# పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళి పరిశీలన

## మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా

మెదక్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని గురువారం జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చేయొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరుకు గుర్తింపు కార్డు ఉండాలన్నారు. ఫారం 13ఏ, 13బీ, 13సీలను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని పోస్టల్ బ్యాలెట్ నిర్వాహణ గురించి, రాజకీయ పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని ఎన్నికల అధికారి రాజర్షిషా తెలిపారు. ఇతర నియోజక వర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు ఐడీవోసీలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.


మెదక్ కలెక్టరేట్ సముదాయంలో పోస్టల్ బ్యాలెట్‌ల సరళిని పరిశీలిస్తున్న మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

### హోమ్ ఓటింగ్ పరిశీలన

మెదక్‌రూరల్, నవంబర్ 23 : ఎన్నికల నియమావళి అమలులో భాగంగా మెదక్ నియోజకవర్గంలోని మెదక్ మండల పరిధిలోని మక్తాభూపతిపురాలో హోమ్ ఓటింగ్ సరళిని ఎన్నికల అధికారి రాజర్షిషా పరిశీలించారు. మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

# రేవంత్ దిష్టిబొమ్మ దహనం


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన నాయకులు

అల్లాదుర్గం, నవంబర్ 23 : గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహరాజ్‌ను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గిరిజనులు దహనం చేశారు. గురువారం అల్లాదుర్గం ఐబీ చౌరస్తా 161వ జాతీయ రహదారిపై గిరిజనులు నిరసన వ్యక్తం చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శించారని, గిరిజనులు ఓటు వేయకుండా సత్తా చాటాలన్నారు. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్, బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు చోహాన్ రమేశ్, బంజారా బేరీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రాథోడ్, గిరిజన నాయకులు రాణా రాథోడ్, సుదర్శన్, సర్దార్, కిషన్, తుకారాం, సంగ్య, శివరాం, దేవీసింగ్, రాజు, మోహన్, సంతోశ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


అందోల్ : అందోల్–జోగిపేట మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- అందోల్, నవంబర్ 23

# కాంగ్రెస్‌కు మా ఓట్లు వెయ్యం

## విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాథోడ్ నెహ్రూ


మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాథోడ్ నెహ్రూ

రేగోడ్, నవంబర్ 23 : మండల కేంద్రంలో గురువారం గాంధీ చౌక్ వద్ద నారాయణఖేడ్ బహిరంగ సభలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ చిత్రపటానికి దారుణంగా అవమాన పర్చిన రేవంత్ రెడ్డిపై గిరిజన విద్యార్థి సంఘాలు నిరసన తెలిపారు. గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాథోడ్ నెహ్రూ మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పుడిప్పుడే మా బంజారా జాతికి గుర్తింపు ఇస్తున్న తరుణంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాజాతిని కించ పరిచే విధంగా వ్యవహరించడం బాధించిందన్నారు. ఓటుతో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింఘ్, శివరాథోడ్, వీరేశం, సిరి, బిన్ని, వెలెక్షన్,విగ్నేశ్, సుభాశ్ ఉన్నారు.

## నేడు వీరబ్రహ్మేంద్రస్వామి జన్మదిన వేడుకలు

రేగోడ్, నవంబర్ 23 : తెలంగాణలో మొదటి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంగా విరాజిల్లుతున్న మఠంలో నేడు శుక్రవారం జన్మదిన వేడుకలు ఉంటాయని ఆలయ పూజారి శివకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పూజలు, అభిషేకం, డోలా రోహణం, పల్లకీ సేవ, హారతి, అన్నదాన కార్యక్రమం, రాత్రి భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున వివిధ గ్రామాల భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దేశాన్ని మార్చే శక్తి ఓటుకే ఉంది..

## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్

మెదక్ అర్బన్, నవంబర్ 23 : దేశాన్ని మార్చే శక్తి ఓటుకే ఉంటుందని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ ఐఆర్ఎస్ అన్నారు. గురువారం సాధారణ ఎన్నికల్లో 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ మెదక్ నియోజకర్గంలోని హవేళీఘనపూర్ మండలంలోని పోచమ్మరాల్ గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, దేశంలో అందరికీ సమానమైన ఓటు హక్కు ప్రజలకు రాజ్యంగం కల్పించిందని, ప్రతి ఐదేండ్లకు ఒక్కసారి వచ్చే ఎన్నికలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందగా ఓటు హక్కు వినియోగించి దేశాన్ని గెలిపించాలని అన్నారు. ఎన్నికల్లో ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. మహిళలకు సీ విజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఎవరైనా డబ్బు, మద్యం ప్రలోభాలకు గురి చేస్తే సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా వినియోగించి ఫిర్యాదు చేయవచ్చని, మీ నియోజకర్గంలో పోటి చేస్తున్న అభ్యర్థి పూర్తి వివరాల కోసం కేవైసీ చేసుకొని అభ్యర్థి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ కృష్ణ మూర్తి, ఎన్నికల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీమెజార్టీతో గెలిపించాలి..

రేగోడ్, నవంబర్ 23 : మండల పరిధిలోని ప్యారారం గ్రామంలో గురువారం అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు వివరించి, స్థానిక అభ్యర్థి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. గ్రామ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు శివ కుమార్, వార్డు మెంబర్ నర్సిం గ్‌రావు, కిష్టయ్య, అంజయ్య, సంగారెడ్డి, రఘునాథ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# చెక్‌పోస్టు ఆకస్మిక తనిఖీ

రామాయంపేట/చేగుంట, నవంబర్ 23: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ అధికారులను హెచ్చరించారు. గురువారం రామాయంపేట మండలం దామరచెర్వు వద్ద ఉన్న చెక్‌పోస్టును సందర్శించి, రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలోని హోమ్ ఓటింగ్ సరళిని పరిశీలించి బీఎల్‌వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి, మహారాష్ట్ర రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అధికారి వెంట జయరాజు, చరణ్‌సింగ్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.


రామాయంపేట చెక్‌పోస్టులో రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు పృథ్వీరాజ్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657